సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించండి

- వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి, ఎమ్మెల్సీ కల్యాణి
- 59వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం


సంక్షేమ పథకాల లబ్ధి వివరాలతో కూడిన బ్రోచర్ అందిస్తున్న ఆనంద్‌కుమార్, ఎమ్మెల్సీ కల్యాణి

మల్కాపురం: ప్రజలకు మంచి చేయాలని నిత్యం ఆలోచన చేసే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన కావాలా.. లేదా ప్రజల సొమ్ముతో జల్సాలు, పలు స్కాంలతో తమ వర్గానికి రాష్ట్రాన్ని దోచిపెట్టే వెన్నుపోటు చంద్రబాబు కావాలా జనం నిర్ణయించుకోవాలని వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. జీవీఎంసీ 59వ వార్డు పరిధి హిమాచల్‌నగర్‌లో వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీ సురేష్‌యాదవ్ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం సాయంత్రం ఉత్సాహంగా జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదు కల్యాణితో కలిసి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పాలనను వివరించారు. గత టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీల పేరుతూ ఎలా అవినీతికి పాల్పడ్డారో చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారంజక పాలన అందిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు రెండో సారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఆర్థిక భరోసా ఇచ్చే విధంగా ఉన్నాయన్నారు. అర్హత ఉంటే పార్టీలకు అతీతంగా లబ్ధిదారుడు తలుపు కొట్టి మరీ పథకాలు అందిస్తున్నారని వివరించారు. ఎమ్మెల్సీ వరుదు కల్యాణి మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా స్థానికంగా ఉన్న ప్రజా సమస్యలు అక్కడే పరిష్కరించే విధంగా ప్రభుత్వం అడుగులు వేసిందన్నారు.ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు కొనసాగాలంటే ఆయనకు మరో సారి అవకాశం ప్రజలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కృపాజ్యోతి, పార్టీ వార్డు ఇన్‌చార్జి రేవళ్ల సత్యనారాయణ,జి.ఎస్.రావు,ఉప్పాడి లక్ష్మి,శేఖర్, అడ్మిన్ స్వరూప్, కనకమహాలక్ష్మి దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ ధనలత, పార్టీ నాయకులు అంగ రాంప్రసాద్ తదితులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'జగనన్నే మా భవిష్యత్'


తుమ్మడపాలెంలో ఫీడ్‌బ్యాక్ తీసుకుంటున్న చెంగల ఈశ్వరరావు, కార్యకర్తలు


ఇందిరాకాలనీ వద్ద జరిగిన కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ సురేష్


గణేష్‌నగర్‌లో మహిళకు సంక్షేమ పథకాల బ్రోచర్ అందజేస్తున్న నాయకులు


పద్మనాభనగర్‌లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో నాయకులు

కంచరపాలెం: జీవీఎంసీ 57వ వార్డు ఊర్వశికూడలి ఐటీఐ జంక్షన్ 303 సచివాలయం పరిధిలో వైఎస్సార్‌సీపీ దళిత నాయకుడు చెంగల ఈశ్వరరావు నేతృత్వంలో సోమవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం చేపట్టారు. భవానీగార్డెన్, సంకురపేట, సుభాష్‌నగర్, తుమ్మడపాలెం ప్రాంతాల్లో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు ఇంటింటికి వెళ్లి సీఎం జగన్ మోహన్‌రెడ్డి పాలనపై ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. లబ్ధిదారులు స్వచ్ఛందంగా 'మా నమ్మకం నువ్వే జగన్' స్టిక్కర్లు అతికించుకున్నారు. 90 శాతం మంది జగన్ పాలనపై పాజిటివ్‌గా మాట్లాడుతున్నారని చెంగల ఈశ్వరరావు తెలిపారు.

60వ వార్డులో ..

మల్కాపురం: జీవీఎంసీ 60వ వార్డు ఇందిరాకాలనీలో సోమవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్ ఆ ప్రాంత గృహసారథులు,కన్వీనర్లతో కలిసి పలు ఇళ్ల కు వెళ్లారు. నవరత్నాలు ద్వారా ఇంత వరకు పొందిన లబ్ధి .. గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వ పాలనలో ప్రజలకు జరుగుతున్న మంచిని వివరించారు. ప్రజల మంచి కోరే జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ఆశీర్వదించాలని ఆయన కోరారు.

ప్రజల మద్దతుతో

గోపాలపట్నం: ప్రజా మద్దతుతో జగనన్నే మా భవిష్యత్తు - మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్ కృష్ణ అన్నారు. ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని తెలిపారు. 52వ వార్డు గణేష్‌నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు పేదలకు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. కార్యక్రమంలో సింహాచలం పాలక మండలి సభ్యురాలు శ్రీదేవి వర్మ, నాయకులు వెదుళ్ల శ్రీనివాసరావు, జియ్యాని మారుతి, జియ్యాని విజయ్ పాల్గొన్నారు.

- జీవీఎంసీ 92వ వార్డు పద్మనాభనగర్‌లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం సోమవారం ఉదయం, సాయంత్రం నిర్వహించారు. సాలాపు మారయ్య తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

జోన్-5 'స్పందన'కు ఐదు వినతులు


వినతులు పరిశీలిస్తున్న సూపరింటెండెంట్ రాజు

కంచరపాలెం: జ్ఞానాపురంలోని జీవీఎంసీ జోన్-5 కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమానికి 05 వినతులు అందాయి. అర్జీదారుల నుంచి వాటిని జోనల్ సూపరింటెండెంట్ టి.ఎస్.ఎస్.రాజు స్వీకరించి పరిశీలించారు. టౌన్ ప్లానింగ్ విభాగానికి 01, పబ్లిక్ హెల్త్‌కు 02, ఇంజినీరింగ్ విభాగానికి 02 చొప్పున అర్జీలు ఆయన తెలిపారు. వినతులు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అర్జీదారులకు సూచించారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ ఈఈ శ్రీనివాస్‌వర్మ, టౌన్ ప్లానింగ్ టీపీవో శ్రీలక్ష్మి, పబ్లిక్ హెల్త్ సూపర్‌వైజర్ ఎస్ జనార్దన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బాలికల పాఠశాలకు ప్రింటర్ వితరణ


హెచ్‌ఎం హెప్సిబాకు ప్రింటర్ అందిస్తున్న డాక్టర్ సురేష్

గోపాలపట్నం: గోపాలపట్నం జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల పాఠశాలకు స్థానిక నాయకుడు, డాక్టర్ శరగడం సురేష్ ప్రింటర్ అందజేశారు. ప్రింటర్ లేక పోవడంతో పాఠశాలలో పనులకు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే పరీక్షలు సమయంలో దీని అవసరం ఎక్కువగా ఉండడంతో ప్రింటర్ ఇచ్చే దాతలు గురించి పాఠశాల హెచ్‌ఎం ఎస్తేరు హెప్సిబా ఆరా తీశారు. విషయం తెలుసుకున్న గోపాలపట్నంకు చెందిన సాయి సురేష్ డెవలపర్స్ యజమాని శరగడం సురేష్ తన స్వంత నిధులతో ప్రింటర్ అందించారు.కార్యక్రమంలో స్థానిక నాయకుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షలకు సమ్మర్ కామన్ కోచింగ్

డాబాగార్డెన్స్: అన్ని పోటీ పరీక్షలకు అవసరమయ్యేలా సమ్మర్ కామన్ కోచింగ్ ప్రారంభించనున్నట్టు అల్లూరి స్టడీ సర్కిల్ నిర్వాహకుడు కె.అభిమన్యు ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాలయాల ప్రవేశాలకు ఉపయోగపడేలా ఈ కోచింగ్ సెంటర్ నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. 2 నెలల పాటు నిర్వహించే ఈ తరగతులు వేసవి సెలవుల్లో యువత సమయాన్ని వృథా చేయకుండా, అభివృద్ధికి దోహదం చేసేలా ఉంటాయన్నారు. విద్యాలయాల ప్రవేశ పరీక్షల్లోను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు కామన్‌గా ఉండే ఇంగ్లిష్ లాంగ్వేజ్, అర్థమెటిక్, రీజనింగ్, జీకే, కరెంట్ అఫైర్స్ సబ్జెక్టులు బోధిస్తారని తెలిపారు. మరింత సమాచారం కోసం డాబాగార్డెన్స్‌లోని అల్లూరి స్టడీ సర్కిల్లో స్వయంగా, లేదా 80084 12798 ఫోన్‌లో సంప్రదించవచ్చు.

మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా


నిరసన తెలుపుతున్న కార్మికులు

మహారాణిపేట: సరుకుల ధరలు పెరిగినందువల్ల మధ్యాహ్న భోజనం మెనూ చార్జీలు పెంచాలని కార్మికులు డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట సోమవారం ఆందోళన చేపట్టారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మంగశ్రీ మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ ధర విపరీతంగా పెరిగిపోయిందని, సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో మెనూ చార్జీలు కూడ పెంచాలని కోరారు. ఇతర సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు డి.రాము, పి.మణి తదితరులు పాల్గొన్నారు.

20న పెన్షనర్ల ధర్నా


కార్యక్రమంలో మాట్లాడుతున్న దీనబంధు

మల్కాపురం: పెన్షనర్ల సమస్యలు పరిష్కారం కోరుతూ ఈ నెల 20న విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ నివాసం వద్ద ధర్నా చేపట్టనున్నట్టు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కె. దీనబంధు తెలిపారు. జీవీఎంసీ 61వ వార్డు వెంకన్నపాలెంలోని సీఐటీయూ కార్యాలయం వద్ద సోమవారం నిర్వహించిన పెన్షనర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం విశ్రాంత ఉద్యోగులకు వస్తున్న పింఛన అంతంత మాత్రమే కావడంతో జీవనం సాగించలేని పరిస్థితి ఉందన్నారు. తమకు కనీస పింఛన్ రూ. 9 వేలు చేయాలని, మెడికల్ సదుపాయం కల్పించాలని కోరినా కేంద్రం నుంచి స్పందన లేదన్నారు. దీంతో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 20వ తేదీన విశాఖ ఎంపీ ఎం.వి.వి.సత్యనారాయణ ఇంటి ముందు ధర్నా,భిక్షాటన కార్యక్రమాలు చేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున పింఛనర్లు పాల్గొవాలని పిలుపునిచ్చారు.

తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు


పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ లావణ్య

మల్కాపురం: జీవీఎంసీ 58వ వార్డు పరిధిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నామని కార్పొరేటర్ గులిగిందల లావణ్య అన్నారు. పలు ప్రాంతాల్లో బోరుబావుల మరమ్మతు పనులను కార్పొరేటర్ లావణ్య దగ్గరుండి సిబ్బంది సాయంతో పూర్తి చేయించారు. ఆమె మాట్లాడుతూ వేసవి ముదురుతున్న వేళ ప్రజలు నీటికి ఇబ్బందులు పడకుండా యుద్ధ ప్రాతిపదికన బోరుబావుల మరమ్మతులు చేపట్టినట్టు వివరించారు. ములగాడ,ఎదురవానిపాలెం తదితర ప్రాంతాల్లో పనులను కూడా ఆమె పర్యవేక్షించారు. కార్యక్రమంలో వార్డు పార్టీ అధ్యక్షుడు కృష్ణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

మద్యం తాగిన వాహన చోదకులపై కేసులు, జరిమానా


వాహనాలు తనిఖీ చేస్తున్న ట్రాఫిక్ సీఐ మళ్ల అప్పారావు

మర్రిపాలెం: గత పది రోజులుగా కంచరపాలెం ట్రాఫిక్ పోలీసులు కంచరపాలెం, ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్ల పరిధిలో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై ప్రత్యేక నిఘా పెట్టి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి 11 గంటల నుంచి సోమవారం తెల్లవారు వరకు జ్ఞానాపురం బ్రిడ్జి నుంచి కంచరపాలెం మెట్టు వరకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. లారీలు, ఆటోలు, కార్లు, ద్విచక్ర వాహనాలపై కొరడా ఝుళిపించారు. ఈ పది రోజుల్లో 48 మందిపై కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేశామని కంచరపాలెం ట్రాఫిక్ సీఐ మళ్ల అప్పారావు తెలిపారు. అందులో 27 మందిని మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా రూ.33 వేలు జరిమానా విధించినట్టు చెప్పారు. రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు ముందస్తు చర్యగా స్పెషల్ డ్రైవ్ చేపట్టామన్నారు. గతంలో జరిమానాలు విధించి కట్టని వాహన చోదకుల నుంచి వసూలు చేశామన్నారు. ఎస్‌ఐలు వాసుదేవరావు, పాపారావు, ఉల్‌హక్ ప్రత్యేక బృందాలుగా తనిఖీ చేపట్టారని సీఐ తెలిపారు.

కేటీబీ కళాక్షేత్రం ప్రారంభం


కళాక్షేత్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

గోపాలపట్నం: జీవీఎంసీ 90వ వార్డు కాకానినగర్‌లో నేవల్ డాక్ యార్డు కాపు, తెలగ, బలిజ (కేటీబీ) అసోసియేషన్ నూతనంగా నిర్మించిన కళాక్షేత్రాన్ని భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేవల్ డాక్ యార్డు ఉద్యోగులంతా కలిసి సొంతంగా ఈ కళాక్షేత్రాన్ని నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ప్రభుత్వ విప్ కరణ ధర్మశ్రీ మాట్లాడుతూ ఉద్యోగుల సమష్టి కృషితో ఈ విధంగా సొంత భవనం ఏర్పాటు చేసుకోవడం బాగుందని కొనియాడారు. సంఘ గౌరవాధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు, ఎమ్మెల్యే గణబాబు, అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బత్తుల చిరంజీవి, భాస్కరరావు, బీజేపీ నేత పృథ్వీరాజ్, కార్పొరేటర్ బొమ్మిడి రమణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన


సాకేతికపురంలో అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ ముర్రు వాణి

కంచరపాలెం: జీవీఎంసీ 57వ వార్డు సాకేతికపురంలో జీవీఎంసీ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను సోమవారం వార్డు కార్పొరేటర్ ముర్రు వాణీ నానాజీ పరిశీలించారు. సీసీ రోడ్లు, రిటైనింగ్ వాల్ , డ్రైనేజీ నిర్మాణ పనులను ఆమె పర్యవేక్షించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని జోన్-5 ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా స్థానికులతో ఆమె మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. విద్యుత్ దీపాలు సక్రమంగా వెలగడంలేదని, మంచినీరు నిర్ణీత సమయానికి ఇవ్వాలని, దోమల నియంత్రణకు ఫాగింగ్ చేయించాలని వార్డు ప్రజలు వినతి పత్రాలు అందించారు.

మురుగుతో ఇక్కట్లు!


ఐదు మదుముల వద్ద పేరుకుపోయిన పూడికలు


వెంకటాపురం గెడ్డలో నిలిచిపోయిన మురుగు నీరు

- పూడిక తొలగించాలని కోరుతున్న స్థానికులు

గోపాలపట్నం: వెంకటాపురం ప్రధాన గెడ్డలో మురుగుతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ గెడ్డ వద్ద భాగం రిటైనింగ్ వాల్ నిర్మాణం జరిగింది. ఆ తర్వాత పనులు నిలిచిపోయాయి. గ్రామం శివారులో, రైల్వే 5 మదుముల వద్ద పూడికలు పేరుకుపోవడంతో మురుగు నీరు నిల్వఉండి పోతుంది. దీంతో దుర్వాసన, ఈగలు దోమల బెడద పెరుగుతోందని స్థానికులు వాపోతున్నారు. పిచ్చిమొక్కలు పెరిగాయని, వీటితో పాటు విషపురుగుల సంచారం ఆందోళన కలిగిస్తున్నాయని చెబుతున్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఉత్తమ సేవలందించిన వైద్య సిబ్బందికి సత్కారం


వైద్యులను సత్కరించిన బ్రహ్మకుమారి సంస్థ ప్రతినిధులు

మల్కాపురం: కరోనా కష్టకాలంలో రోగులతో పాటు చుట్టుపక్కల వారికి ఉత్తమ వైద్య సేవలు అందించిన వైద్యులతో పాటు వైద్య సిబ్బందిని బ్రహ్మకుమారి సంస్థ ప్రతినిధులు సోమవారం ఘనంగా సత్కరించారు. ప్రజాపిత బ్రహ్మకుమారి సంస్థ (శ్రీహరిపురం) సంస్థ నిర్వాహకురాలు సింధూ సిస్టర్ ఆధ్వర్యంలో గుల్లలపాలెం ఎఫ్‌ఆర్‌యూ ఆస్పత్రి వైద్యులతో పాటు పని చేస్తున్న వైద్య సిబ్బందిని సత్కరించారు. సింధూ సిస్టర్ మాట్లాడుతూ కరోనా సమయంలో వైరస్ సోకిన వ్యక్తిని చూస్తే కిలో మీటర్ దూరం పరిగెత్తిన రోజుల్లో తమ ప్రాణాలను లెక్కచేయకుండా దేవుని వంటి వైద్యులు ఉత్తమ సేవలు అందించారన్నారు. అటువంటి వారిని సత్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో వైద్యులు రాజుతో పాటు సిస్టర్ సుజాత, బ్రదర్ కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

'రాజు'కు ఆడారి భరోసా


ఎస్సీ సంఘాల ప్రతినిధులతో మాట్లాడుతున్న ఆడారి ఆనంద్‌కుమార్

మల్కాపురం: జీవీఎంసీ 60వ వార్డులోని హాకర్స్ జోన్‌లో షాపు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటానని వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ బాధితుడు రాజుకు భరోసా కల్పించారు.

ఇదీ పరిస్థితి.. గుల్లలపాలెంలో చింతచెట్టు కింద ములగాడ రాజు అనే వ్యక్తి బ్యాగులు కుట్టే షాపు నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. అయితే ఇటీవల రాజు తను షాపు నిర్వహించే ప్రదేశంలో పైకప్పు అమర్చుకోవడంతో దాన్ని సచివాలయ టౌన్‌ప్లానింగ్ అధికారులు తొలగించారు. దీంతో రాజు తన షాపు తొలగించి రోడ్డు పాలు చేశారని, తాను ఎలా జీవించాలని ఆందోళన చేపట్టాడు.రాజుకు పారిశ్రామిక ప్రాంతానికి చెందిన పలువురు దళిత సంఘాల ప్రతినిధులు అండగా నిలిచి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. విషయం తెలుసుకున్న ఆడారి ఆనంద్‌కుమార్ సోమవారం 62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావుతో కలిసి గుల్లలపాలెం వెళ్లి దళిత సంఘాల ప్రతినిధులతో పాటు ములగాడ రాజును కలిసి మాట్లాడారు. రాజు ఉపాధికి ఇబ్బంది లేకుండా ఇక్కడ హాకర్స్ జోన్‌లో షాపు పెట్టుకునేందుకు చర్యలు తీసుకుంటానని, దానికి అవసరమైన ఇనుప గ్రిల్స్ తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేయిస్తానని ఆనంద్‌కుమార్ హామీ ఇచ్చారు.దీంతో రాజు సంతోషం వ్యక్తం చేసి ఆనంద్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు కనకమహాలక్ష్మికి స్వర్ణ పుష్పార్చన

డాబాగార్డెన్స్: విశాఖ వాసుల ఆరాధ్యదైవం కనకమహాలక్ష్మి అమ్మవారికి 108 స్వర్ణ పుష్పాలతో మంగళవారం అష్టదళ పద్మారాధన నిర్వహించనున్నారు. ప్రత్యేక పూజలో పాల్గొనదలచే భక్తులు రూ.1,116 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని ఆలయ వర్గాలు తెలిపాయి. వివరాలకు 0891-2711725, 2566514 నంబర్లకు ఫోన్ చేయవచ్చు. భక్తులు యూనియన్ బ్యాంక్ అకౌంట్ నెంబరు 060810011006681 టౌన్‌కొత్తరోడ్డు బ్రాంచ్, ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్ యూబీఐఎన్ 0806081కు ఆన్‌లైన్ పేమెంట్ చేసి, పేరు, గోత్రం తెలపాలి.

కోఆపరేటివ్ సొసైటీలో అవినీతిపై కలెక్టర్‌కు ఫిర్యాదు


కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న ఎన్‌ఏడీ సీఈ యూనియన్ సభ్యులు

గోపాలపట్నం: నేవల్ ఆర్మమెంట్ డిపో సివిల్ ఎంప్లాయీస్ కో ఆపరేటివ్ సొసైటీ పాలకవర్గం అవినీతికి పాల్పడుతోందని సోమవారం స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కు మల్లికార్జునకు ఎన్‌ఏడీ సీఈ యూనియన్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్ యార్డు ఐఎన్‌సీఈ కోఆపరేటివ్ పాలకవర్గం చేసిన ఖర్చు కంటే సుమారు రూ. 63 లక్షలు ఎక్కువ ఖర్చు చేసిందని ఆరోపించారు. ఎన్‌ఏడీ సొసైటీలో 925 మంది మాత్రమే ఉన్నారని.. డాక్ యార్డు సొసైటీలో 7225 మంది సభ్యులున్నారని తెలిపారు. అవినీతి కారకుడైన సొసైటీ కార్యదర్శితో పాటు పాలక మండలిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేవారు.

ఎల్‌ఐసీ ఏవోఐ మహాసభ లోగో ఆవిష్కరణ

డాబాగార్డెన్స్: ఎల్‌ఐసీ ఏజెంట్స్ ఆర్గనేజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్‌ఐసీ ఏవోఐ) అఖిల భారత జాతీయ 6వ మహాసభలు ఈ నెల 22, 23 తేదీల్లో విశాఖలో నిర్వహించనున్నారు. డాబాగార్డెన్స్‌లోని అల్లూరి విజ్ఞాన కేంద్రం వేదికగా నిర్వహించనున్న మహాసభల లోగోను జగదాంబ జంక్షన్ సమీపాన గల సిటూ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాసభల చైర్మన్ సీహెచ్ నరసింగరావు మాట్లాడుతూ ఎల్‌ఐసీని కాపాడుకోవడం.. ఏజెంట్లను రక్షించుకోవాలన్న నినాదంతో 2003లో సంఘం ఆవిర్భవించిందని తెలిపారు. అప్పటి నుంచి లక్ష్యం కోసం పోరాడుతున్న ఏకైక జాతీయ స్థాయి ట్రేడ్ యూనియన్ అని పేర్కొన్నారు. మహాసభకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి 600 మంది ప్రతినిధులు హాజరు కానున్నారని తెలిపారు.

'కార్మికులను మభ్యపెడుతున్న గుర్తింపు సంఘం'


కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న రాజశేఖర్

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ కార్మిక వర్గాన్ని గుర్తింపు సంఘం, యాజమాన్యాలు మభ్యపెడుతున్నాయని స్టీల్ ఐఎన్‌టీయూసీ నాయకుడు మంత్రి రాజశేఖర్ ఆరోపించారు. స్టీల్‌ప్లాంట్ సెంట్రల్ స్టోర్స్ యూనియన్ పాయింట్ వద్ద సోమవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు మ్యానిఫెస్టోలో హామీలు ఇచ్చిన ఏఐటీయూసీ గెలిచిన తర్వాత ఇదిగో, అదిగో అంటు కాలయాపన చేస్తోందన్నారు. యాజమాన్యంపై ఒత్తిడి తేవడంలో గుర్తింపు యూనియన్ పూర్తిగా విఫలమైందన్నారు. ఉత్పత్తికి తగ్గ ఇన్సెంటివ్ ఇప్పించలేకపోతున్నారన్నారు. వేతన సవరణ, సిబ్బంది భర్తీ, ఇన్సెంటివ్ తదితర అంశాలపై చర్యలు తీసుకోకపోతే ఆందోళన తప్పదన్నారు. కార్యక్రమంలో నీరుకొండ రామచంద్రరావు, బీఎంకె నాయక్, గొందేశి ప్రభాకరరెడ్డి, సుదర్శనం, గోపాలరాజు, ఎస్.ఎ. నాయుడు తదితరులు పాల్గొన్నారు.